ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 318-L (RS)**
**Code No. : 318-L (RS)**

# ಕಲಿಕೆಯನ್ನು ಅನುಕೂಲಿಸುವುದು (ಕಿ.ಪ್ರಾ.ಶಾ.) — ಪರಿಸರ ಅಧ್ಯಯನ

# FACILITATING LEARNING ( LPS ) — ENVIRONMENTAL STUDIES

(ತೆಲುಗು ಭಾಷಾಂತರ)
(Telugu Versions)

**(ಪರಿಷ್ಕೃತ ಪಠ್ಯವಸ್ತು)**
**(Revised Syllabus)**

ದಿನಾಂಕ : 09. 06. 2017 ]
Date : 09. 06. 2017 ]
ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 10.00 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60
Time : 10.00 A.M. to 1.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

**భాగము - I**

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమైనది. ఏదేని సరైన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. పిల్లలు చేతిపని మరియు అన్వేషణా కృత్యాలలో పాల్గొనడం వలన కింది ఏ నైపుణ్యాన్ని పొందుతారు ?
   (A) భౌతిక మరియు భావనాత్మక నైపుణ్యాలు
   (B) జ్ఞానాత్మక మరియు మనోచలనాత్మక నైపుణ్యాలు
   (C) భాషాత్మక మరియు జ్ఞానాత్మక నైపుణ్యాలు
   (D) సామాజిక మరియు సాంస్కృతిక నైపుణ్యాలు

2. పరిసర అధ్యయనానికి సంబంధించి కింది ఏ నిర్వచనం సరికాదు ?
   I. అది సంకీర్ణ అధ్యయన క్షేత్రం.
   II. అది పరిసరం గురించి సమగ్ర దృష్టికోణాన్ని పెంపొందిస్తుంది.
   III. ఇది ఏక విషయ మార్గాన్ని అనుసరిస్తుంది.
   IV. పిల్లలు తమ పరిసరాన్ని అన్వేషించుటకు మరియు అనుభవంపొందుటకు సహాయపడును.

   *వీటిలో :*
   (A) I మరియు II (B) II మరియు III
   (C) III మాత్రమే (D) IV మాత్రమే

3. పరిసర అధ్యయనపు ఉపాధ్యాయురొకరు రాష్ట్రప్రభుత్వ విన్యాసం మరియు కార్యవిధానం గురించి అభ్యసనను అనుకూలింపచేసి తరువాత కేంద్ర ప్రభుత్వ విన్యాసం మరియు కార్యవిధానంవెపు సాగును. ఇక్కడ ఉపాధ్యాయుడు అనుసరించునది
   (A) శిశు కేంద్రితం నుండి ఉపాధ్యాయ కేంద్రిత వెపుకు
   (B) పునరావర్తిత బోధనా విధానాలు
   (C) అపరిచితం నుండి పరిచితం వెపుకు
   (D) పరిచితం నుండి అపరిచితం వెపుకు
4. వసుదెవ కుటుంబం అను ప్రాథమిక పరిసర విలువను నొక్కి చెప్పెడిది ఏమిటంటె
   (A) ప్రాణంతోగల వన్నియూ ఒకే కుటుంబానికి చెందినవి
   (B) పరిసరం అనగా మనుషులు మాత్రమే
   (C) ప్రకృతిలో ప్రతి జీవి స్వతంత్రమే
   (D) భూమిపెగల వస్తువులు, సంపన్మూలాలు మానవుల ఉపయోగానికి మాత్రమే ఉన్నాయి
5. పరిసర అధ్యయన ఉపాధ్యాయుడొకరు విద్యార్థులలో సౌందర్యోపాసన సామర్థ్యం పెంచాలనుకుంటాడు. అందుకె కింది ఏ కృత్యం అత్యంత సరియెనది ?
   (A) విద్యార్థులకు పుష్పాలను సంగ్రహించి సూక్ష్మదర్శకంలో వీక్షించమనుట
   (B) నల్లబల్లపె మొక్క చిత్రంగీచి, విద్యార్థులను కాపీచేసుకోమనుట
   (C) మొక్కయొక్క వీడియో చూపుట
   (D) విద్యార్థులను తోటలోకి తీసుకువెళ్ళి, మొక్కలను పరిశీలించమని మరియు పరిశుద్ధమెన గాలిని ఆస్వాదించమనుట
6. పరిసర అధ్యయనాన్ని ఈ కింది అంశాన్ని ప్రధానంగా తీసుకుని శిశు కేంద్రితంగా పరిగణింపబడింది
   (A) పిల్లల స్వీయానుభవం
   (B) ఉపాధ్యాయుల బోధన
   (C) పాఠ్యపుస్తకం ద్వారా బోధన
   (D) విషయాంశాలకు మరింత పాధ్యన్యత
7. పరిసరంలొ స్వాభావిక పరిసరం గురించి విచారణను పెంపొందించుటకు కింది ఏ సంపన్మూలం కీటకాల జీవనచక్రం గురించి తెల్పుటకు ఉపయుక్తమెనది
   (A) వీడియో చూడటం (B) చార్ట్ ఉపయోగించుట
   (C) తోటలో పరిశీలించుట (D) నమూనా తయారీ
8. ఒక ఉపాధ్యాయుడిగా ప్రతి తరగతి రచనను ఈ కింది కారణం వల్ల తెలుసుకొనియుండాలి
   (A) ప్రతి అభ్యసనార్థి అభ్యసనా సన్నివేశం ప్రత్యేకమెనది
   (B) విద్యార్థులతో స్నేహంగా ఉండుటకు
   (C) అభ్యసనా శెలులు ఒకే రకంగావుంటాయి
   (D) విద్యార్థులు అదె వర్గానికి చెందినవావుంటారు

9. రాజస్థాన్, మధ్యప్రదేశ్, కేరళ ఉపాధ్యాయులు 'ఆహారపు వల' గురించి అభ్యసనను అనుకూలింపచేయాలనుకుంటారు. అలాంటప్పుడు కింది ఏ ప్రదేశపు ఉపాధ్యాయుడు/యిని లకు ఎక్కువ అనుకూలంగలదు
   (A) రాజస్థాన (B) మధ్యప్రదేశ్
   (C) కేరళ (D) అందరికీ

10. శిశువు ఎదుగుదలలో పరిణామంచూపెడి సూక్ష్మవ్యవస్థకు ఉదహరణ
   (A) సంస్కృతి (B) సమవయస్కులు
   (C) బడి (D) సమూహ మాధ్యమం

## భాగము - II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. మన పరిసరంలో పరస్పరావలంబనాన్ని మనం ఎందుకు అర్థంచేసుకోవాలి.
12. బోధనాభ్యసన ప్రక్రియలో పరిసరాత్మక దృష్టికోణాన్ని పెంపొందించుటకు ఉపాధ్యాయులు ఏమిచేయాలి ?
13. పరిసర అధ్యయనాన్ని ఒక సంకీర్ణ అధ్యయనక్షేత్రంగా బోధించుటవల్ల లాభాలేమిటి ?
14. పరిసర అధ్యయన బోధనాభ్యసనంలో సాందర్భీకరణంయొక్క రెండు ప్రయోజనాలను తెల్పండి.
15. III వ తరగతి విద్యార్థులకు 'జాతీయ పండుగలు' అనుభావనను పెంపొందించుటకు రెండు కృత్యాలు లేదా సందర్భాలను రాయండి.
16. క్షేత్ర పర్యటనలో ఉపాధ్యాయుల పాత్ర ఏమిటి ?
17. 'మట్టి' అను పాఠానికి రెండు నిర్దిష్టమైన సామర్థ్యాలను రాయండి.
18. విద్యార్థులలో పరిసర ప్రజ్ఞను పెంపొందించుటకు ముద్రిత సామగ్రిని మీరు ఏవిధంగా ఉపయోగించుకుంటారు ?

## భాగము - III

కింది వాటిలో ప్రతి ప్రశ్నకు మరొక పర్యాయ ప్రశ్న ఇవ్వబడింది. వాటిలో ఏదేని ఒకదానికి (a) లేదా (b) కి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40

19. a) పరిసర అధ్యయనపు అభ్యసనయొక్క నాలుగు అభ్యసనా ఫలితాలను రాయండి. వాటిలో ఏవేని రెండింటిని వివరించండి.

*లేదా*

   b) "శిశువుపై సామాజిక పరిసరం ప్రభావం చూపుతుంది." ఈ నిర్వచనాన్ని విస్తరించండి.

20. a) "శిశువుకు తన పరిసరం అభ్యసనలో ఒక ప్రముఖ మాధ్యమం అవుతుంది." ఈ నిర్వచనాన్ని సమర్థించండి.

*లేదా*

   b) "పరిసర అధ్యయనం పిల్లల ప్రవర్తనలను మార్చుటకు మరియు జీవనశైలిని మార్చేడి ఒక ప్రక్రియ" ఈ నిర్వచనాన్ని సమర్థించండి.

21\. a) 'అనుభవాత్మక అభ్యసన అభ్యసనార్థులను కేంద్ర బిందువుగా పరిగణిస్తుంది' ఈ నిర్వచనాన్ని సరైన ఉదాహరణలతో పరిశీలించండి.

*లేదా*

b) 'సందర్భానుసార అభ్యసనం స్వాభావిక జగత్తుయొక్క సన్నివేశాలతో పరిసర అధ్యయన విషయాలతో సంబంధాన్ని కల్పించును' ఈ నిర్వచనాన్ని ఉదాహరణలతో పరిశీలించండి.

22\. a) విషయాల విషయాధారిత కూర్పుయొక్క ఆరు అనుకూలాలను రాయండి మరియు రెండింటిని వివరించండి.

*లేదా*

b) NCF 2005 మరియు పరిసర ఆధారమైన ఐదు మార్గదర్శి తత్వాలను తెల్పండి మరియు రెండింటిని వివరించండి.

23\. a) పరిసర అధ్యయనాన్ని తరగతి బయట అనుకూలింపచేయుటకు ఐదు తంత్రాలను రాయండి.

*లేదా*

b) గాలి లక్షణాలు అనుభావనను అనుకూలింపచేయుటకు అన్వేషణా దశలో మీరు ఉపయోగించుకొనునట్టి ఐదు తంత్రాలను రాయండి.

24\. a) 'ప్రాథమిక తరగతులలో కథాపద్ధతి అత్యుత్తమ విధానాలలో ఒకటి.' ఈ నిర్వచనాన్ని విశ్లేషించండి.

*లేదా*

b) 'ప్రాథమిక తరగతులకు చర్చా పద్ధతి చాలా ఉపయోగకరం' ఈ నిర్వచనాన్ని వివరించండి.

25\. a) పరిసర అధ్యయనాన్ని అనుకూలింపచేయుటకు మీ చుట్టుప్రక్కల పరిసర కార్యకర్తలను మీరెట్లు ఉపయోగించుకుంటారు ? ఐదు తంత్రాలను రచించండి.

*లేదా*

b) పరిసర అధ్యయనాన్ని సులభతరంచేయుటకు దృక్-శ్రవణ సాధనాలను ఎట్లు ఉపయోగించుకుందురు ? ఐదు మార్గాలను తెల్పండి.

26\. a) పరిసర భావనలను నేర్పుటకు ప్రకృతిని ఒక సంపన్మూలంగా మీరెట్లు ఉపయోగించుకుందురు ?

*లేదా*

b) పరిసర భావనలను నేర్పుటకు పరిసర సంపన్మూలమూలాలను మీరెట్లు ఉపయోగించుకుంటారు ?